మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 10 ఫిబ్రవరి 2024 | పేజీలు 8

# అజ్ఞాత 'హస్తం'

- వర్గపోరాటానికి తెరతీసే కుట్ర
- కాంగ్రెస్‌నేత వద్ద బిఆర్ఎస్‌నేత పిఎ
- అనుచరుల రక్షణకోసమే తెరవెనక తతంగం?
- ఒక్కటైన ఓడిన నేతలు ?

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పరిచయం తప్ప అనుచర వర్గంలేని కాంగ్రెస్‌నేత హోర్డింగ్‌లు నాగర్‌కర్నూల్ ప్రధానకూడళ్లలో అకస్మాత్తుగా దర్శనం ఇవ్వడం వెనకపెద్ద వ్యూహమే ఉన్నట్లు తెలుస్తుంది. ఇటీవలి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరఫున ఓటమిపాలయి అధికార పార్టీలో చేరి తనవాసి మార్చుకునేందుకు పావులు కదుపుతున్న మాజీనేత హస్తం హోర్డింగ్‌ల వెనుక ఉన్నట్లు పార్టీ వర్గాల్లోటాక్ వినిపిస్తుంది. ఎన్నికలు అన్న తర్వాత నేతల టిక్కెట్లు, పైరవీలు, లాబీయింగ్, అనుచరవర్గం స్టేట్‌మెంట్లు, కులసంఘాలు, ఉపకులాలు ఇలా అభ్యర్ధిని ప్రకటించేవరకు హంగామా షరామామూలే. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల్లో సైతం ఇది అనాదిగా వస్తున్నదే. దీంతో పాటు ప్రాంతీయవాదం కూడా టిక్కెట్ కేటాయింపు వేళ తెరపైకి వస్తుండటం మామూలే. కొన్ని రోజులు ఇవి హల్‌చల్ చేస్తునే వుంటాయి. కానీ కొత్తగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌కు కాంగ్రెస్ అభ్యర్ధిత్వం విషయంలో పోస్టర్లకలకలం ప్రారంభమయింది. రాత్రికి, రాత్రే ఓ కాంగ్రెస్ టిక్కెట్ ఆశావహుడికి సంబందించిన హోర్డింగులు పార్టీ వర్గాల్లో విభేదాలకు బీజం వేసాయి. ఈ నియోజకవర్గ ప్రజలకు పేరు తప్ప పెద్దగా వ్యక్తిగతపరిచయం, అనుచరవర్గం లేని నేత హోర్డింగులు తెల్లారేసరికి ఎలా వచ్చాయన్న అంశం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఎవరికి తోచిన విధంగా వారు విశ్లేషణలు చేస్తున్నారు. ఐతే హోర్డింగ్‌ల ఎపిసోడ్‌లో కొత్తకోణం వున్నట్లు తెలుస్తుంది. శాసనసభకు కాంగ్రెస్ నుండి పోటీచేసి ఓడిననేత బిఆర్ఎస్ నుండి పోటీ చేసి ఓడిన మరోనేతరాజకీయ వ్యూహంలో భాగమే ఈ హోర్డింగ్‌ల ఏర్పాటు అన్న టాక్ వినిపిస్తుంది. ఓడిన బిఆర్ఎస్ నేత పిఎ ఎంపి అభ్యర్ధిత్వానికి పోటీపడుతున్న నేత వద్ద ఇటీవలే పిఎగా చేరినట్లు తెలుస్తుంది. గతంలో బిఆర్ఎస్ ఫ్లెక్సీలు హోర్డింగ్‌లు తయారు చేసిన వారే ప్రస్తుత వివాదానికి కారణమైన పోస్టర్లు ప్రింట్ మరియు హోర్డింగ్ ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది.

**రేసులో ముందున్న మల్లు రవి..** ఇప్పటివరకు నాగర్‌కర్నూల్ ఎంపి టిక్కెట్టు రేసులో 26 మంది వున్నా అందరి నోటా వినిపిస్తున్న మాట మాజీ ఎంపి పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు ఇటీవలే ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా నియమించిన మల్లురవి పేరే. దాదాపు 4 దశాబ్దాలుగా నాగర్‌కర్నూల్ ప్రజలతో మమేకమైన మల్లురవి సైతం ఇటీవల పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో పర్యటించి కాంగ్రెస్ ఎంఎల్ఎలు, నేతలతో కలిసి మద్దతు సంపాదించారు. మల్లుతో పాటు ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, మాజీ ఎంపి మందాజగన్నాథ్, డా.చెన్నయ్య, జిల్లా యువజన కాంగ్రెస్ అద్యక్షుడు కొడిదల రాము పేర్లు ఎక్కువ ప్రచారంలోవున్నాయి. ఫైనల్ చేయల్సింది. ఎఐసిసి స్క్రీనింగ్ కమిటీ మాత్రమే, పైరవీలు ఏవైనా చేయాల్సి

మిగతా 2లో



నాగర్‌కర్నూల్‌లో వెలసిన పోస్టర్

# అచ్చంపేట తహశీల్దార్ కార్యాలయంలో హల్ చల్

- అర్ధరాత్రి సమయంలో రెవెన్యూ ఉద్యోగి. మాజీ సర్పంచ్‌కు కార్యాలయంలో ఏం పని
- నకిలీ పత్రాలు తారుమారు చేస్తున్నట్లు ఆరోపించిన యూత్ కాంగ్రెస్ నాయకులు
- ఘటనకు కారకులైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం
- అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం అర్ధరాత్రి ఓ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్. తహశీల్దార్ కార్యాలయ ఉద్యోగి కలిసి నకిలీ పత్రాలు సృష్టించి విలువైన భూ రికార్డులను తారుమారు చేస్తున్నట్లు అనుమానించిన యూత్ కాంగ్రెస్ నాయకులు వారిని కార్యాలయంలో వుండగానే నిలదీశారు అర్ధరాత్రి సమయంలో

మిగతా 2లో



# మూసాపేట మండలంలో న్యాయ్ పాదయాత్ర : చల్లా వంశీచందర్ రెడ్డి



**మూసాపేట్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పర్యటించిన ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు శ్రీ. చల్లా వంశీచంద్ రెడ్డి దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మండల ముఖ్య నాయకులు సమక్షంలో శుక్రవారం మధ్యాహ్నం కొమిరెడ్డి పల్లె గ్రామానికి చేరుకొని ఆంజనేయ స్వామిని దర్శించుకుని పాదయాత్ర ద్వారా సంకలమద్ది, చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు అనంతరం మూసాపేట, జానంపేట, గ్రామాలలో రోడ్డు షో కార్నర్ మీటింగ్ ఏర్పాటుచేసి ప్రజలతో ప్రభుత్వాన్ని ఇచ్చే పథకాల గురించి ప్రజలకు తెలియజేస్తూ వచ్చే ఎలక్షన్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపీలు గా నియమించినటువంటి అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని ఉమ్మడి

మిగతా 2లో

# ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచాలి - కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్ లో ఉన్న ఆస్తి పన్ను, వాణిజ్య, నివాస వసూళ్లను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అదనపు కలెక్టర్( లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ తో కలిసి మున్సిపాలిటీలో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. 100 కమర్షియల్ ప్రాపర్టీ లను గుర్తించి వాటిని పునఃపరిశీలన చేయాలని ప్రతి ప్రాపర్టీ కి సంబంధించి పరిశీలిస్తున్న ఫోటోలు, వీడియోలు గ్రూపులో పెట్టాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో మున్సిపాలిటీలో తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఇందుకు మున్సిపల్ సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి తాగు నీటి సమస్య ఏమైనా ఉందా అని తెలుసుకొని వాటిని పరిష్కరించటంతో పాటు అట్టి నివేదికను ఇవ్వాల్సిందిగా తెలిపారు. తాగునీటి సరఫరా పై తాను, అదనపు కలెక్టర్ నివాస ప్రాంతాల్లో అక్కడక్కడ పర్యటించి పరిశీలిస్తామని సమస్యలు ఉన్నట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా అధికారులు వార్డుల్లో తిరిగి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. రోడ్ విస్తరణ పనులు కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు పునఃప్రారంభం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. – అగ్రిగోల్డ్ లే-అవుట్ సంస్థకి నోటీసులు : వనపర్తి పట్టణ శివారులో నిబంధనలకు విరుద్దంగా లే-అవుట్ వేసి ప్లాట్లు విక్రయించిన అగ్రిగోల్డ్ సంస్థకు లీగల్ నోటీసులు జారీ

మిగతా 2లో



సూర్య
www.suryaa.com
శనివారం
10 ఫిబ్రవరి 2024

## అజ్ఞాత'హస్తం'

(మొదటిపేజీ తరువాయి)

వస్తే ఢీల్లిలో చేసుకోవాలి. ఓట్లకు మాత్రమే గల్లీల వెంట తిరగాల్సివుండగా అకస్మాత్తుగా ఇటీవలే అసెంబ్లీ ఎన్నికల్లో అలంపూర్ నుండి ఓటమి పాలయిన సంపత్‌కుమార్ హెూర్డింగ్‌లు ఏర్పాటు చేయడం ఇక్కడి కార్యకర్తల్లో ఆగ్రహానికి కారణమవుతుంది. ఈ విషయంలో నాగర్‌కర్నూల్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు నేరుగా సంపత్‌కుమార్‌కే ఫోన్‌చేసి నిరసన తెల్పినట్లు తెల్సింది.

**కొత్త గ్రూపు ఏర్పాటుకే..** అకస్మాత్తుగా నాగర్‌కర్నూల్‌లో ఫ్లెక్సీలు ముద్రించడం, హెూర్డింగ్‌ల ఏర్పాటు వెనక మాజీ పిఎ హస్తం వున్నట్లు తెల్సింది. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేందుకు ప్రయత్నిస్తున్న మాజీ నాగర్‌కర్నూల్‌లో ఇప్పటివరకు ఉన్న అనుచరవర్గంతో ఓ గ్రూప్ తయారు చేసుకుని తాను నియోజకవర్గానికి దూరంగా వున్న అధికారపార్టీ అండదండలు వారికి ఉండేలా చూసేందుకు సంపత్‌కుమార్‌కు అంతర్గతంగా మద్దతు ఇస్తున్నట్లు కాంగ్రెస్‌వర్గాలు అంటున్నాయి. నాగర్‌కర్నూల్‌లో ఇటీవల ఎన్నికల్లో అంతకుముందు ఎంఎల్‌సి కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎంఎల్‌ఎ డా.రాజేష్‌రెడ్డిలపై అసభ్యంగా సోషల్ మీడియాలో పోస్టింగులు పెట్టిన వివాదస్పద వ్యక్తి కాంగ్రెస్‌నేత సంపత్‌కుమార్ వద్ద పిఎగా చేర్చి కాంగ్రెస్ నేతల్లో విషబీజాలు చల్లుతున్నట్లు కూడా పార్టీ వర్గాలు అంటున్నాయి. సామాన్య కార్యకర్త నుండి సాదారణ వ్యక్తికి కూడా సూపరిచితుడైన మల్లు రవికి చెక్‌పెడితే తన ఆటలు సాగించుకోవచ్చనే ఆలోచనతోనే కాంగ్రెస్‌పార్టీలో చేరక ముందు నుండే పథకం అమలు చేస్తున్నట్లు కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాను నియోజకవర్గం వదిలిపోతున్నా తనవర్గానికి అండదండగా వుండేనేత అవసరమన్న ఆలోచనతో తన పిఎను సదరునేత వద్ద పిఎగా వుంచి రాజకీయచక్రం తిప్పుతున్నాడన్న వాదన వినిపిస్తున్నది. ఓడిన నియోజకవర్గంలో తనపట్టు నిలుపుకోవడమేగాక మరో వర్గం ఏర్పాటుచేసి తనపై గెలిచిన వారికి చికాకు కల్గించడమే లక్ష్యంగా పావులు కదుపుతున్న ప్రయత్నాలు ఎంతవరకు సఫలీకృతం అవుతాయో వేచి చూడాల్సి వుంది.

## మూసాపేట మండలంలో న్యాయ్ పాదయాత్ర

(మొదటిపేజీ తరువాయి)



మహబూబ్‌నగర్ జిల్లా చెందిన చెందినటువంటి వ్యక్తి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావడం మన అదృష్టం అందుకని మన జిల్లా నుండి ఎంపీలను గెలుచుకొని జిల్లా అభివృద్ధిలో తీసుకువచ్చే బాధ్యత మన అందరిదీ ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి శేఖర్, మాజీ జెడ్పిటిసిలు బాల నరసింహులు, రామన్ గౌడ్, కొంగిడిపల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి, ఎంపిటిసి సంతోష, మండల యూత్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, నిరంజన్, లక్ష్మీనారాయణ, రాజేందర్ రెడ్డి, బి వెంకటేష్, నారాయణ, ఎంపిటిసి సత్యనారాయణ, పోల్కంపల్లి రాములు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూళ్లలో వేగం పెంచాలి

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని కలెక్టర్ ఆదేశించారు. 7 రోజుల్లో వివరణ ఇవ్వకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.వనపర్తి లో ఏర్పాటు చేసిన అన్ని లే-అవుట్ లను పరిశీలించాలన్నారు. గ్రామ పంచాయతీ, మున్సిపల్ లేఅవుట్ లలో నిబంధనల మేరకు వెంచర్‌లో 10 శాతం ల్యాండ్ రిజిస్ట్రేషన్ గ్రామ పంచాయితీ లేదా మున్సిపాలిటీ పేరున చేశారా లేదా పరిశీలించాలన్నారు. లేని పక్షంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహరెడ్డి, ఏఈలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హల్ చల్

(మొదటిపేజీ తరువాయి)

కార్యాలయంలో బయటి వ్యక్తులు వుండవలసిన అవసరం ఏముంది ? బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన బొడ్క నాయక్‌కు ఇక్కడ ఎంపని అని అర్ధరాత్రి సమయంలో కార్యాలయం ఎందుకు తెరిచారు అని కార్యాలయంలో ఉన్న రెవెన్యూ అధికారి హనుమంత్ నీ నిలదీశారు అనంతరం అక్కడికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గౌరీ శంకర్. మాజీ ఎంపీపీ రామనాథం. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ యాదవ్. ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు సంతోష్ తదితరులు విషయాన్ని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కు ఫోన్ ద్వారా వివరించగా వెంటనే సమాచారాన్ని పోలీసులకు అధికారులకు చెరవేయాలని సూచించారు ఘటనకు సంబంధించి పూర్తి స్థాయి నివేదిక అందచేయాలని అధికారులకు సూచించారు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదే అని తెలిపారు బిఆర్ఎస్ నాయకులు అత్యుత్సాహం చూపిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎవరి ఒత్తిడులకు లోంగాల్సిన అవసరం లేదన్నారు అదే విధంగా ఘటనకు సంబంధించి శుక్రవారం మధ్యాహ్నం కలెక్టర్ కి రిపోర్ట్ అందించామని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు అచ్చంపేట తహశీల్దార్ కార్యాలయ అధికారులు తెలిపారు అధికారులు రాజకీయ నాయకులకు తలొగ్గి ప్రజలకు ఇబ్బందులు సృష్టిస్తే చట్ట ప్రకారం కటిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ ఘటన నియోజక వర్గంలో హాట్ టాపిక్ గా మారింది కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్. పవన్ కుమార్. లింగేశ్వర్ యాదవ్. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన పెంపొందాలి



**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల మరియు విజ్ఞాన దర్శిని సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహనను పెంపొందించుటకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ ఎం విజయకుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు శాస్త్రీయ అవగాహన కలిగి ఉండటం వల్ల సమాజంలో జరిగే మోసాల పట్ల, అశాస్త్రీయ విషయాల పట్ల జాగ్రత్తగా ఉండొచ్చని పేర్కొన్నారు. మూఢనమ్మకాల పేరుతో సమాజంలో జరిగే బాణామతి, చేతబడుల వంటి వాటిని నమ్మరాదని శాస్త్రీయ దృక్పథంతో ముందు కొనసాగాలని పేర్కొన్నారు. విజ్ఞానదర్శిని వ్యవస్థాపక అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం ఆవశ్యకతను తెలియజేశారు. విద్యార్థులను మూఢనమ్మకాలతో ఎలా మోసం చేస్తారో తెలియజేసే వివిధ రకాల ప్రక్రియలను విద్యార్థుల చేత ప్రదర్శింపజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గంగాధర్, కల్చరల్ కోఆర్డినేటర్ వి పుష్పలత , సుధాకర్ రెడ్డి , భరత్ మహేష్ పాల్గొన్నారు.

# విసికి సంఘీభావం ప్రకటించిన ఒప్పంద అధ్యాపకులు



**మహబూబ్ నగర్ పి యు మేజర్ న్యూస్ :** పాలమూరు విశ్వవిద్యాలయంలో ఒక విద్యార్థి సంఘం ఇటీవల పరిపాలన భవనంను ముట్టడించి, ఉపకులపతి కార్యాలయానికి తాళం వేసి ఆయనను ఘోరావ్ చేయడం ,పరుష పదజాలం ఉపయోగించి వీసీని అధ్యాపకులను అవమానకరంగా మాట్లాడడం విశ్వవిద్యాలయ ప్రతిష్ట కే భంగం కలిగించిన విధంగా విద్యార్థి సంఘ నాయకులు ప్రవర్తించారని విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సంఘటన పట్ల ఒప్పంద అధ్యాపకుల సంఘ నాయకులు డాక్టర్ శేకుంటి రవికుమార్ ఆవేదన వ్యక్తపరిచారు. విద్యార్థులు తమ హక్కుల కోసం ఉద్యమాలు చేయడం గర్వకారణమే కానీ, ఆ ఉద్యమం సమస్యలు సాధించుకునే ఆహ్లాదకర వాతావరణంలో కలిగి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు .ఉద్రిత్త వాతావరణాన్ని కల్పించడం బాధాకరం అన్నారు. పియు విసి ప్రొఫెసర్ లక్ష్మీకాంత రాథోడ్ కు ఒప్పంద అధ్యాపకులు ఎల్లవేళలా బాసటగా ఉంటామని సంఘీభావం ప్రకటించారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ,డాక్టర్ భూమయ్య, డాక్టర్ అరుణ్ కుమార్ ,డాక్టర్ రవికాంత్, డాక్టర్ కరుణాకర్ రెడ్డి, గాలెన్న ,పర్వతాలు విసికి సంఘీభావం తెలిపారు.

# రెవెన్యూ పనులు పెండింగ్ లేకుండా చూడాలి : కలెక్టర్ రవి నాయక్



**పాలమూరు మేజర్ న్యూస్ :** తహసిల్దారులు రెవెన్యూ అంశాలకు సంబంధించి పనులు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు. శుక్రవారం ఆయన ఐడిఓసి నుండి తహసిల్దార్లతో రెవెన్యూ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . స్వాధీనం చేసుకున్న అక్రమ ఇసుకను ముఖ్యమైన ప్రభుత్వ పనులకు వినియోగించాలని, సిసి రోడ్లు, మెటీరియల్ కాంపోనెంట్ కింద అవసరమైన పనులకు వాడాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా కాకుండా తహసిల్దార్లు సరైన విధంగా పర్యవేక్షణ చేయాలని, ప్రభుత్వ పనులకు వారి పరిధిలో ఎంత మేరకు ఇసుక అవసరం ఉందో ముందే ప్రణాళిక తయారు చేసి పెట్టుకోవాలన్నారు. పంపిణీ చేయాల్సిన కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులు సంబంధిత శాసనసభ్యుల ద్వారా పంపిణీ పంపిణీ చేయించాలన్నారు .వివిధ రకాల సర్టిఫికెట్లు సైతం జాప్యం లేకుండా ఎప్పటికప్పుడే జారీ చేయాలని చెప్పారు. ఈ -ఆఫీస్ ఫైళ్లను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడం పై దృష్టి సారించాలని అన్నారు. ఈ జీఎస్ పనుల కింద మెటీరియల్ కాంపోనెంట్ కు సంబంధించి మంజూరైన పనులన్నింటిని పార్లమెంటు ఎన్నికల కోడ్ రాకముందే ప్రారంభించారని చెప్పారు. ఎల్పిజి కనెక్షన్ కోసం వచ్చిన దరఖాస్తులకు వినియోగదారుల ఎల్ పి జి కనెక్షన్ నంబర్లు ,ఏజెన్సీ పేర్లకు సంబంధించిన అనుసంధానం పనిని త్వరగా పూర్తి చేయాలని చెప్పారు. ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను తహసిల్దారులు తాళాలు వేసి ఉంచుకోవాలని చెప్పారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్ రావు, తహసిల్దారులు, గృహనిర్మాణశాఖ ఈ ఈ వైద్యం భాస్కర్, ఏడీ మైనింగ్ ఏడి విజయకుమార్ వీడియో కాన్ఫరెన్సలో పాల్గొన్నారు.

# తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు పీవీ నరసింహ రావు

## - పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన గంగవరం రామకృష్ణారెడ్డి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ బిడ్డ, భారత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు దేశ అత్యున్నత పురస్కారం భారత రత్న రావడం పట్ల సమాచార హక్కు చట్టం జిల్లా అధ్యక్షుడు గంగవరం రామకృష్ణారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పి వి తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడని ఆయన అన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రధాన మంత్రిగా దేశాభివృద్ధి కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, ఆయన అమలు చేసిన ఆర్థిక సంస్కరణల వల్ల నేడు దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, ఆయన చేసిన సేవలను కొనియాడారు. దేశాన్ని అభివృద్ధి పథం వైపు పరుగులు తీయించడంలో పీవీ నరసింహారావు కీలక పాత్ర పోషించారని అన్నారు. మాజీ ప్రధాని చరణ్ సింగ్, హరిత విప్లవ పితామహుడు ఎంఎస్ స్వామినాథన్ కు సైతం భారతరత్న అవార్డు వరించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

# చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు...

## - బెల్ట్ షాపులపై, ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపుతాం - బాలానగర్ ఎస్సై తిరుపాజి హెచ్చరిక



**బాలానగర్ మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాలలో, తండాలలో ఎవరు కూడా బెల్ట్ షాపులను నడపవద్దని, అలాగే మండలంలో ఎక్కడైనా అనుమతి లేకుండా ఇసుక తరలింపుకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని బాలానగర్ ఎస్సై తిరుపాజి హెచ్చరించారు. ముఖ్యంగా గ్రామాలలో తండాలలో బెల్ట్ షాపులు నడపరాదని ఇకనుండి అలాంటి చర్యలకు పాల్పడితే ఎంతటి వారైనా సరే కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని వివరించారు. బెల్ట్ షాపులు ఎవరైనా పొరపాటున నిర్వహిస్తే తమకు సమాచారం అందియాలని ప్రజలకు ఎస్ఐ పిలుపునిచ్చారు.

# శ్రీశ్రీశ్రీ గుంటి పంచముఖి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**వనపర్తి రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అచ్చుతాపురం గ్రామ శివారులో వెలసిన శ్రీశ్రీశ్రీ గుంటి పంచముఖ ఆంజనేయ స్వామికి శుక్రవారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు మూలవిరాట్ కు అభిషేకాలు, 9 గంటలకు గణపతి పూజ, సుబ్రహ్మణ్యేశ్వర పూజ ,నవగ్రహ పూజలు, 11 గంటలకు మహా అభిషేకం, అర్చన నైవేద్యం మహా మంగళహారతి మంత్రపుష్పం తీర్థప్రసాదాలు వితరణ చేశారు. భక్తులకు వనపర్తి పట్టణవాసులు ఎల్ఐసి కృష్ణ ధర్మపత్ని చంద్రకళ భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు రమేష్ శర్మ, నవీన్ శర్మ, శివ స్వాములు గురు స్వామి నరేందర్ , సింగల్ విండో అధ్యక్షులు రఘువరన్ రెడ్డి , సింగల్ విండో డైరెక్టర్ శివశంకర్ రెడ్డి, ఆశన్న నాయుడు, పి శివకుమార్, బి కృష్ణయ్య, మహేష్, రవి, వనపర్తి జిల్లా పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## యంపీడీఓ కార్యాలయంలో మండల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం - ముఖ్యఅతిథిగా హాజరైన డీఆర్డీఓ యాదయ్య



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రము లోని యంపీడీఓ కార్యాలయంలో మండల ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ డీఆర్డీఓ యాదయ్య హాజరైనారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం పనుల మిద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐకేపీ నవాబ్ పేట స్టాఫ్ లోకోస్ ఆప్ ద్వారా అభయ హస్తం పథకం కింద లబ్ధి దారుల వివరాలు చేయుటకు గాను సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సుధాకర్ తహశీల్దార్ మల్లికార్జున రావు ఎంపీడీవో కే శ్రీనివాస్, ఏపీఓ జ్యోతి, ఏపీఎం జీవరత్నం పంచాయతీ కార్యదర్శి నరేష్ కారోబార్ లక్ష్మయ్య సిబ్బంది పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజె - ఐజేయు నూతన డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**గద్వాల మేజర్ న్యూస్:** టీయు డబ్ల్యుజే (ఐజేయు %వ%) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో టీయుడబ్ల్యుజే (ఐజెయు) సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రామకృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు సిరజుద్దిన్, యూనియన్ నాయకులు శ్రీనివాసులు, హరికృష్ణ, వెంకటేష్, చుక్క సుదర్శన్, మహబూబ్ పాషా పాల్గొన్నారు.

## 15న సేవాలాల్ మహారాజ్ జయంతి ఊరంచుతాండ దేవాలయంలో మహాభోగ్!!



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని బంజారాభవన్‌లో శ్రీ సేవాలాల్ మహారాజ్285వ జయంతి ఉత్సవ కమిటీ మండల అధ్యక్షులు కేతావత్ లింబ్య నాయక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసంవత్సరం ఊరంచు తండాలో నూతనంగా నిర్మాణం చేసిన శ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీ జగదాంబ మాత దేవాలయ ఆవరణంలో మహాభోగ్ బండార్ నిర్వహించాలని తీర్మాణం చేయడం జరిగింది. ఈ మహాభోగ్ బండార్ కార్యక్రమానికి మండలంలోని అన్ని తాండల సర్పంచ్‌లు, ఉప సర్పంచ్ లు, ఎంపీటీసీలు తాండ నాయకులు, యూత్ నాయకులు,మహిళలు,అందరు పాల్గొనాలని తీర్మాణం చేసారు,ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు విస్లావత్ చందర్ నాయక్,కే. శంకర్ నాయక్, కె. రాజు నాయక్, ఉప సర్పంచ్ ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రాములు నాయక్, సర్పంచ్ లు నర్సింహా నాయక్, మాన్యనాయక్, తరుణ్ నాయక్, చందు నాయక్,శ్రీను నాయక్ నాయకులు జె.లింబ్య నాయక్,ఎం. రాములు నాయక్, శంకర్ నాయక్,వి. తుల్సి రామ్ నాయక్, రవి నాయక్, శ్రీను నాయక్, రమేష్ నాయక్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్ నాయక్, గిరిజన సేవా సంఘం జిల్లా నాయకులు పరశురామ్ నాయక్ మరియు ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## బుద్ధారం గండిలో ప్రత్యేక పూజలు



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండల పరిధిలోని బుద్ధారం గండి ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం అమావాస్య పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు భజన కార్యక్రమాలు ప్రత్యేక పూజలు పల్లకి సేవ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు గట్ల కానాపురం బుద్ధారం భజన బృందం ఎంపీటీసీ శ్రీదేవి ఆలయ మాజీ చైర్మన్లు జాంప్ల నాయక్ పెంటారావు మధుకర్ ఎల్లా గౌడ్ రవి జూనియర్ అసిస్టెంట్ నగేష్ తలున్నారు.

## రేవల్లి లో గావ్ చలో గర్ ఛలో కార్యక్రమం నిర్వహించిన బీజేపీ పార్టీ నాయకులు





**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రం లో శుక్రవారం గ్రామ బీజేపీ పార్టీ బూత్ అధ్యక్షుడు లింగస్వామి ఆధ్వర్యంలో పల్లెకు పోదాం ఇంటికి పోధం (గావ్ చలో గర్ ఛలో) కార్యక్రమం నిర్వహించారు.గ్రామంలో వీధి వీధి తిరిగి ఉన్నటు వంటి సమస్యలు ,వసతుల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి, మరియు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, బిజెపి ఉపాధ్యక్షులు పెబ్బేటి విష్ణువర్ధన్ రెడ్డి , వారితో పాటు మండల బిజెపి అధ్యక్షులు అజయ్ గౌడ్ కలిసి స్థానిక దేవాలయ పూజా కార్యక్రమం నిర్వహించి, ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి డ్యూటీ డాక్టర్ ను, నర్సులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నరు, ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి వసతులు ఏ విధంగా ఉన్నాయి, డాక్టర్ల వేకెన్సీ లు ఎన్ని ఉన్నాయి అని, అన్ని రకాల మందులు ఉన్నాయా అని వాకబు చేశారు. అక్కడ పనిచేసే ఆయాలకు జీతాలు సక్రమంగా రాకపోవడం వారు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించి వారి ని అపాయింట్ చేసిన కాంట్రాక్టర్ తో మాట్లాడడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి హై స్కూల్ , ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ తో మాట్లాడడం అన్ని విషయాలపై చర్చించి మిడ్ డే మిల్స్ చేసే వారిని సంప్రదించి వారి కష్టసుఖాలు తెలుసుకోవడం జరిగింది. వారు కూడా ఆవేదన వ్యక్తం చేశారు. మాకు చేసిన కష్టం మిగలడం లేదు సరైన సమయంలో డబ్బులు రావడం లేదు ఖర్చులతో వంటలు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పశువైద్యశాలను సందర్శించడం జరిగింది. మరియు గ్రామంలో అంగన్వాడి టీచర్లను మహిళా సంఘాల టీచర్లను గ్రామంలో మాజీ సర్పంచులను, పెద్దమనుషలను యువకులను, కలిసి దేశం విజయాలను, రాష్ట్రం విజయాలను గురించి తెలిపారు. అదేవిధంగా దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ యొక్క అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ అయ్యావని ,500 సంవత్సరాల నుంచి ఎదురుచూస్తున్న అయోధ్యలో రామ మందిరం నిర్మాణం జరిగి భారతీయులకు ఆరాధ్య దైవమైన శ్రీరామచంద్రుని బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం పూర్తి అయిందని. అదేవిధంగా కాశ్మీర్ లో 370 ఆర్టికల్ రద్దు,ముస్లిం ల త్రిబుల్ తలాక్ రద్దు, గ్రామాల్లో 15 వ ఫైనాన్స్ కింద సిసి రోడ్లు డ్రైన్లు లైట్లు మరియు గ్రామాల్లో వైకుంఠధామాలు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు,గత మూడు నాలుగు సంవత్సరాలుగా కరోనా కష్టకాలంలో వ్యాక్సినేషన్,దేశ ప్రజలకి రేషన్ షాప్ ద్వారా ఉచిత బియ్యం పథకం, అర్హులైన మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం, ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిందని, ప్రపంచ దేశాల్లోనే నరేంద్ర మోడీ కి 80% మందికి ఆధార అభిమానాలు ఉన్నాయని కొనియాడారు. నిత్యం, నిరంతరం ప్రజల కోసం పరితపించే మహోన్నతమైన వ్యక్తి నరేంద్ర మోడీ అని తెలిపారు . ఈ కార్యక్రమంలో వీరితో పాటు మల్లేష్,జిల్లా బీజేవైఎం కార్యదర్శి ఒగ్గు పరుశురాం,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బ్రహ్మం చారి,మండల బిజెపి ఉపాధ్యక్షులు రాము బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారత్ మాల రోడ్డు మట్టి టిప్పర్లను అడ్డుకున్న వివిధ గ్రామల ప్రజలు





**అయిజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం మీదుగా నిర్మితమవుతున్న అతిపెద్ద ఆరులైన్ల జాతీయ రహదారి భారత్ మాల రోడ్డు పనులు శరవేగంగా నిర్మితమవుతున్న సందర్భంలో వెంకటాపురం, గుడి దొడ్డి, జడి దొడ్డి గ్రామాల రైతులు తమ పొలాల్లో రోడ్డు వెళ్లిన అరకొర రేట్లకు మా భూములు తీసుకున్నారని శుక్రవారం రోజు భారత్ మాల రోడ్డు నిర్మాణాల కోసం వెళుతున్న టిప్పర్లను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ రహదారులు అభివృద్ధి జరిగితే ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని ఆశలు చూపి భూములకు స్వల్ప నష్టపరిహారం ఇచ్చి భూములు లాగేసుకున్నారు భూముల యజమానులకు సమానంగా నష్టపరిహారం ఇవ్వాలని అప్పట్లోనే నిరసన తెలుపగా ప్రభుత్వంతో చర్చించి అదనంగా నష్టపరిహారం ఇప్పిస్తామని లోకల్ గా ఉండే నాయకులు అధికారులు చెప్పి ఇప్పుడు చేతులెత్తేసారని ఎవరూ పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అభివృద్ధి చేయాలనుకుంటే అందరికీ చేయాలి అన్నదాత అని రైతులని నష్టం చేసి అభివృద్ధి చేస్తే దీన్ని అభివృద్ధి అంటారా అని రైతులు ప్రశ్నిస్తున్నారు అప్పుడు నచ్చచెప్పి మళ్లీ నష్టపరిహారం సరైన నష్టపరిహారం భూమి విలువ ఎంత ఉందో అంత ఇస్తామని చెప్పి ఇంతవరకు ఏ అధికారి ముందుకు రావడంలేదని అందుకని ఈరోజు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ఇకనుంచి అయినా అధికారులు మేలుకొని మాకు తగిన న్యాయం చేయని యెడల పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో వెంకటాపురం గుడి దొడ్డి జోడి దొడ్డి గ్రామ రైతులతో పాటు పరిసర గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి మున్సిపల్ చైర్మన్ చిన్నదేవన్న



**అయిజ మేజర్ న్యూస్ :** అయిజ మునిసిపాలిటీ పరిధిలో చైర్మన్ చిన్నదేవన్న వార్డు పర్యటనలో భాగంగా పదో వార్డు అయిన దుర్గ నగర్ లో శుక్రవారం రోజున పర్యటించిన చైర్మన్ దేవన్న వార్డు ప్రజలకు పలు సూచనలు చేశారు. దుర్గ నగర్ ఏరియాలో గతంతో పోలిస్తే ఇప్పుడు చాలా అభివృద్ధి జరిగిందని డ్రైనేజీ వ్యవస్థ నీటి వ్యవస్థ చాలా అభివృద్ధి చెందిందని వార్డు ప్రజలు మున్సిపాలిటీ సిబ్బందికి సహకరిస్తే ఇంకా అభివృద్ధి చేసి చూపెడతామని చెప్పుకొచ్చారు. వార్డులో నూతనంగా నిర్మించే ఇండ్లకు కచ్చితంగా పర్మిషన్ తీసుకోవాలని అనుమతులు లేని ఇళ్లను భారీ ఎత్తున ఫైన్ లు వేస్తామని అనుమతులు తీసుకున్న తర్వాతనే నిర్మాణ పనులు చేపట్టాలి అని గుర్తు చేశారు. అనంతరం వార్డులోని గద్వాల రోడ్డు ఇరుపక్కల పెరిగిన కంబ చెట్లను జెసిబి తో పెకిలించి అట్టి కంప చెట్లను డాక్టర్ ద్వారా అక్కడ నుండి తరలించడం జరిగినది అలాగే తెలుగు నరసింహులు ఇంటి సందులో డ్రైనేజీలో మురికి నీళ్లు ఆగి దుర్గంధం వెళ్లు చేస్తుందని వార్డు ప్రజలు చైర్మన్ దృష్టికి తీసుకురాగా వెంటనే అక్కడ డ్రైనేజీలో సీల్ట్ తీసి బ్లీచింగ్ పౌడర్ చెల్లించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజేష్ కుమార్, శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మన్న ,వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఆపరేటర్లు ,ఎలక్ట్రికల్ ,శానిటేషన్ సిబ్బంది ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల్ జిల్లా కేంద్రంలోని నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ టాటా బాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన లైఫ్ చేంజ్ ఫౌండేషన్ టీమ్



**గద్వాల మేజర్ న్యూస్:** లైఫ్ ఛేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరుషరాముడు మాట్లాడుతూ జిల్లాలోని నిర్వాసితులైన వారికి అనేకమైన సేవలు మా సంస్థ ద్వారా అందజేస్తున్నాము ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్స్ పై స్కూల్స్ మరియు కమ్యూనిటీలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాము ఆపదలో ఉన్న చిన్నారుల పైన మరియు మహిళల యొక్క సమస్యల పైన అనేక సామాజిక సేవలు చేస్తున్నాము అని తెలియజేశారు సర్కిల్ ఇన్స్పెక్టర్ సానుకూలంగా స్పందించి మీ యొక్క సేవలకు అభినందనలు అని తెలియజేశారు లీగల్ గా ఏమ్మున్నా మేము మీకు సపోర్ట్ గా ఉంటామని సిఐ టాటా బాబు సార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శివప్రసాద్ మరియు ఎల్ సి ఎఫ్ టీ మెంబర్ ప్రవీణ్ అన్వేష్ పాల్గొన్నారు.

## పులిపాటి వెంకటేష్ 21 వార్డు మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో బూత్ కమిటీలు పూర్తి

### - జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య



**గద్వాల మేజర్ న్యూస్:** జోగిలాంబ గద్వాల జిల్లా కేంద్రం నందు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సరితమ్మ తిరుపతయ్య నివాసంలో బూత్ కమిటీలను పూర్తిచేసిన నల్లకుంట బూత్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు కమిటీ సభ్యులు పులిపాటి వెంకటేష్ 21 వార్డు మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో కమిటీలు పూర్తిచేసుకుని సభ్యులతో సరితా తిరుపతయ్య కి కమిటీ యొక్క నివేదిక ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలలో బండ్ల రాజశేఖర్ రెడ్డి మధుసూదన్ బాబు ఎల్లప్ప డిటిడిసి నరసింహ తుమ్మల నరసింహులు భాస్కర్ యాదవ్ మరియు బూత్ కమిటీ సభ్యులు మంగలి వెంకటేష్ చాకలి రాజు మేదర్ శేషన్న మేదరు శ్రీనివాసులు యాదగిరి వంశీ చిన్ని కృష్ణ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

## ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇచ్చి న్యాయం చేయాలి



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ సానిటేషన్ సెక్యూరిటీ పేషంట్ కేర్ ఉద్యోగులకు గత మూడు నెలల నుండి జీతాలు లేనందున కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం, అల్లంపూర్ అధికారికి వినతి పత్రం అందజేసారు. ప్రభుత్వము త్వరగా స్పందించి పెండింగ్‌లో ఉన్న మూడు నెలల జీతాలు ఇప్పించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుచున్నాము అదేవిధంగా నెలల తరబడి పిఎఫ్ ఈఎస్ఐ కట్టడం లేదు పిఎఫ్ ఈఎస్ఐ కూడా క్లియర్ చేయించాల్సిందిగా కోరుచున్నాము . ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శివకుమార్, హాస్పిటల్ యూనియన్ ప్రెసిడెంట్ మనోజ్,నాయకులు రఫీ, నరేష్, రమేష్, సంతోష్, మహేష్, అహ్మద్, అంజి, హరికృష్ణ, పారిశుధ్యం సిబ్బంది నాగచంద్ర, సరోజ, గోవిందమ్మ, ఎల్లమ్మ, మహబూబ్ బి, సరోజ, రవి పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పురందరదాసుల ఆరాధన ఉత్సవాలు



**గద్వాల మేజర్‌న్యూస్:** మల్దకల్‌లో జరిగిన ఉత్సవాలలో వేద పాఠశాలలోని విగ్రహానికి అభిషేకాలు,పూజలు నిర్వహించారు. అనంతరం శేషదాసుల సన్నిధానంలో పల్లకి సేవ లో స్వామివారి ఉత్సవ విగ్రహానికి ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి, ధీరెంద్ర దాస్, రమేష్ ఆచారి, రవి, బాబురావు, నాగరాజు శర్మ, మనోహర్ రావు,శ్రవణ్, అశోక్, వాసవి మాత దేవాలయ అర్చకులు తిరుమల రావు, జోషి శ్రీకాంత్ భక్తులు తదితరులు పాల్గొన్నారు. గద్వాలలోని చౌలకాయ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రాణేశాచారి ఆధ్వర్యంలో పురంధర దాసుల ఆరాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు భక్తులు హాజరయ్యారు.

## పాలమూరు న్యాయ యాత్రలో పాల్గొన్న టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ, జిల్లా ప్రధాన కార్యదర్శి



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గ అడ్డాకుల మండలం తిమ్మాయపల్లి తాండాలో సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి గారు చేపట్టిన పాలమూరు న్యాయ యాత్రలో పాల్గొన్న దేవరకద్ర నియోజకవర్గ టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలియో, జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

### - జిల్లా ఇమ్మునైజేషన్ డా.రవి కుమార్ నాయక్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కాల్యలయం లో జిల్లా లోనీ అన్నీ ప్రాథమిక అరోగ్య కేంద్రాల ఫార్మాసిస్ట్ లకు పోలియో కార్యక్రమం మరియు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయుటకు అవగహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్మునైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్ మాట్లాడుతు జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 12 వ తేదీన నిర్వహించాల్సిన జాతీయ నులిపురుగుల దినోత్సవం ఈనెల 20 వ తేదీకి వాయిదా పడిందని , ఈ నెల 20వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినం నిర్వహించడం జరుగుతుందని, ఆరోజు మిగిలిపోయిన వారికి మాప్అప్ డే ఫిబ్రవరి 27వ తేదీన నిర్వహించడం జరుగుతుందని సూచించారు. ఒక సంత్సరం నుండి రెండు సంవత్సరాల లోపు వయస్సు నిండిన చిన్నారులకు 400 %ఎన్త్ర% టాబ్లెట్ సగం మాత్రను స్పూన్ తో నీళ్లతో కలిపి వేయాలని మరియు రెండు సంవత్సారాలు నిండిన వారి నుండి పంతొమ్మిది సంవత్సరాల వయస్సు కల విద్యార్థుల వరకు అల్బెండజోల్ 400 %ఎన్త్ర% మాత్రలను నమిలి మింగెల చూడాలని , జిల్లా లోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలు , ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం విజయవంతంలో ఫార్మసీస్ట్ లా పాత్ర కీలకం అని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మార్చి 3వ తేదీన పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్కరు బాధ్యత గా తీసుకొని ఈ కార్యక్రమాల అమలులో వంద శాతం లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేయాలని సూచించారు. అరోగ్య కేంద్రాల లో రోగులకు రోజూ వారీగా ఓ.పి. లో అందించిన మందుల వివరాలను ఈఔషధీలో నమోదు చేయాలని, వాక్సిన్ నిల్వల వివరాలనూ ఈవీన్ అప్‌లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయలని, వాక్సిన్ నిల్వలు అవసరానికి సరిపడా అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సంద్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉన్న వాక్సిన్ నిల్వల రిజిస్టర్ లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, కోల్డ్ చైన్ మేనేజర్ అన్వర్, ఫార్మసీస్ట్ లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : తెలంగాణ ఎన్జీసీ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాధిక



**మహబూబ్ నగర్ విద్యావిభాగం మేజర్ న్యూస్ :** పర్యావరణాన్ని కాపాడుకుంటూ సుస్థిరమైన జీవన విధానాన్ని ఆచరిస్తేనే మానవాళితో పాటు సృష్టిలోని ప్రాణుల మనుగడ సాధ్యమవు తుందని ఎన్జీసీ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ రాధిక అన్నారు. శుక్రవారం కేంద్ర పర్యావరణ అడవులు వాతావరణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పిల్లల మర్రి సైన్స్ మ్యూజియంలో సుస్థిర జీవన విధానం విద్యార్థుల పాత్ర అన్న అంశంపై ఒకరోజు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎన్జీసీ ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ ,మానవాళి తప్పిదాలతో పాటు నిర్లక్ష్యం కారణంగా వాతావరణ సమతుల్యం దెబ్బతిని కొత్త సవాళ్లు ఎదురౌతున్నాయన్నారు. జీవ వైవిధ్యం కాపాడేందుకు ప్రపంచ దేశాలన్నీ సమిష్టిగా కృషి చేస్తున్నాయన్నారు. ఎన్జీసీ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించి పాఠశాల స్థాయిలో గ్రీన్ అంబాసిడర్‌లుగా తీర్చిదిద్ది పర్యావరణ పరిరక్షణ కోసం ప్రయత్నిస్తున్నట్లు ఆమె తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని మార్పు మన నుండే మొదలవ్వాలని ప్రాజెక్టు డైరెక్టర్ పిలుపునిచ్చారు. కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి అధ్యక్షత వహించారు. డీ ఎస్ ఓ మాట్లాడుతూ, విద్యార్థులకు ఉపాధ్యాయులు మార్గదర్శనం చేస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలన్నారు రిసోర్స్ పర్సన్లుగా వెంకటేశ్వర్లు శృతి ప్రీతమ్ సంతోష్ వ్యవహరించారు. ప్రతి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఒక ఉపాధ్యాయుడు పాల్గొన్నారు. వ్యాఖ్యాతగా గుముడాల చక్రవర్తి గౌడ్ వ్యవహరించారు. సైన్స్ మ్యూజియం గైడ్ టీచర్ దయాకర్ విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలను ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు.

## ముగిసిన ఐదు రోజుల సైన్సు శిక్షణ తరగతులు




**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన కలిగేలా ఉపాధ్యాయుల బోధన జరగాలని జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న భౌతిక రసాయన శాస్త్ర, జీవశాస్త్ర ఉపాధ్యాయుల 5 రోజుల శిక్షణ తరగతులు నేటితో ముగిశాయని ఆయన తెలిపారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వం సైన్స్ డిగ్రీ కళాశాలలో గత ఐదు రోజులుగా టెక్ మహీంద్రా ఆర్థిక సహకారం, హైదరాబాద్ సైన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ తరగతులను సైన్స్ ఉపాధ్యాయులకు అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులకు మక్కువ కలిగేలా బోధన చేయాల్సిన బాధ్యత సైన్స్ ఉపాధ్యాయులపై ఉందన్నారు. సైన్స్‌లో నైపుణ్యం గల విద్యార్థులను ప్రోత్సహించాలనారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులతో సైన్స్ ప్రాజెక్టులు రూపొందించేందుకు ఉపాధ్యాయులు వర్క్‌షాప్ నిర్వహించిన అంశాలను తరగతి గదుల్లో సద్వినియోగం చేయాలన్నారు. శిక్షణలోని అంశాలను ఆకళింపు చేసుకుని విద్యార్థులతో ఉపయుక్తమైన ప్రాజెక్టులు తయారు చేయించాలని సూచించారు. గత ఐదు రోజులుగా 40 మంది జీవశాస్త్రం 40 మంది భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు పలు రకాల ప్రాజెక్టులను నిర్వహించడం జరిగిందని తెలిపారు. హైదరాబాద్ సైన్స్ అకాడమీ వారు, హైదరాబాద్, రంగారెడ్డి, వనపర్తి, గద్వాల్, నాగర్ కర్నూల్, మహబూబ్నగర్, సూర్యాపేట యాదాద్రి, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల నిష్ణార్థులైన ఉపాధ్యాయులు ట్రైనర్లుగా వ్యవహరించి శిక్షణను విజయవంతంగా కొనసాగించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సైన్స్ అకాడమీ మాస్టర్ ట్రైనర్ డాక్టర్ రేవతి, సత్యానందం, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ నాగరాజ్, ట్రైనర్ శోభారాణి, నల్లమల బయో సైన్స్ ఫోరం అధ్యక్షులు వెంకటయ్య ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, వివిధ పాఠశాలల సైన్సు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత మాజీ సర్పంచ్ బాలకృష్ణయ్య పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి

### - కలెక్టరేట్ ఏవో శంకర్‌కు దళిత ప్రజాసంఘాల వినతి



**పాలమూరు మేజర్ న్యూస్ :** హన్వాడ మండలం తిరుమలగిరి గ్రామ దళిత నాయకులు,మాజీ సర్పంచ్ పి.బాలకృష్ణయ్య , ఆయన కుమారుడు విజయ కుమార్ పై ప్రణాళిక బద్ధంగా దాడి చేసి చంపే ప్రయత్నం చేసిన ఇబ్రహీంబాద్ కి చెందిన కొత్త అంజిల్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డిలను వెంటనే అరెస్టు చేసి, నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఏవో పి శంకర్ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్, డి బి ఎస్ యు, తెలంగాణ ఎమ్మార్పీఎస్, తెలంగాణ సర్వీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం కురుమయ్య, మట్ట గళ్ళ వెంకటయ్య, మల్లెపోగు శ్రీనివాస్, ఆనందు,ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ గత 35 సంవత్సరాల నుంచి దళిత బాలకృష్ణయ్య తో పాటు గ్రామంలోని 12 మంది వ్యవసాయదారుల పంట పొలాలకు ఉన్న బాటను ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన అంజిల్ రెడ్డి ఆక్రమించుకొని ఇటుక బట్టీని ఏర్పాటు చేసి బాట లేకుండా చేశారని వారు తెలిపారు. అక్రమించిన దళితుల పొలాల బాటను వదలాలని అడిగినందుకు దళితులపై దాడి చేసి చంపే ప్రయత్నం చేశారని వారు తెలిపారు. రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించాలని, దాడికి పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేదంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని వారు తెలిపారు.

# 11న గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశానికి అర్హత పరీక్ష



**లింగాల, మేజర్‌న్యూస్:** తెలంగాణ సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, సాధారణ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వతరగతి ప్రవేశా నికి గాను నిర్వహిస్తున్న ఉమ్మడి పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈనెల 11న అర్హత పరీక్ష నిర్వహించనున్నట్లు లింగాల సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బాలస్వామి శుక్రవారం తెలిపారు. లింగాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల పరీక్ష కేంద్రంలో 456 మంది విద్యార్థు లు పరీక్ష రాయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 01 గంట వరకు ఉంటుందని పేర్కొన్నారు. పరీక్ష రాయబోయే విద్యార్థులు ఆన్‌లైన్‌లో హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, పరీక్షకు వచ్చే సమయంలో విద్యార్థులు రైటింగ్ ప్యాడ్, బ్లూ లేదా బ్లాక్ పెన్, ఆధార్‌కార్డు, హాల్ టికెట్, వాటర్ బాటిల్ వెంబడి తెచ్చుకోవాలని సూచించారు.

# టియుడబ్ల్యూజె-ఐజెయు నూతన డైరీని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**గద్వాలప్రతినిధి, మేజం న్యూస్:** టీయుడబ్ల్యుజే (ఐజేయు) ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని శుక్రవారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్, డిపిఆర్ఓ చెన్నమ్మ శుక్రవారం ఆవిష్కరించారు. టీయుడబ్ల్యుజే (ఐజెయు) సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ రామకృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యులు సిరజుద్దిన్, యూనియన్ నాయకులు శ్రీనివాసులు, హరికృష్ణ, వెంకటేష్, చుక్క సుదర్శన్, మహబూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# అందులకు అన్నదానం



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో ఉన్న అందులో ఆశ్రమ పాఠశాలలో 80 మంది విద్యార్థినీ విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన వడ్డేపల్లి మున్సిపాలిటీలోని శాంతినగర్ సరస్వతి విద్యానికేతన్ కరస్పాండెంట్ దంపతులు రవి మమత ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు నిర్వాహకులు రవి మమతలకు కృతజ్ఞతలు తెలిపి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ సేవా సమితి అస్లం మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని సాటి మనిషికి సాయం చేసే గుణం అందరికీ ఉండాలని ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం కూడా ఒక అద్భుతమే అని భావించి కరస్పాండెంట్ కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆశ్రమ నిర్వాహకులు రంగన్న సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా పారిశుద్ధ వారోత్సవాలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో ప్రత్యేక పారిశుద్ధ వారోత్సవాలను జరుపుకు న్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల ఆవరణలో పారిశుద్ధ కార్మికులు ప్రత్యేక పారిశుద్ధ వారోత్సవాలు చేపట్టారు చెత్తాచెదాలని తొలగించి పరిశుభ్రంగా ఉంచారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం మన్మోహన్ రాజు ఉపాధ్యాయులు రాందేవ్ రెడ్డి హమీద్ గుణవతి శేషయ్య ధర్మరాజు పాల్గొన్నారు.

# ఎస్సైకు సన్మాన కార్యక్రమం



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు శాంతినగర్ ఎస్సై సంతోష్ ని వడ్డేపల్లి మండల జడ్పిటిసి కాశపోగు రాజు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మార్కెట్ యార్డు డైరెక్టర్ పైపాడు మహేష్ నరేంద్ర వర్మ శేఖర్ ప్రకాష్ ఆంజనేయులు లక్ష్మణ్ రవి గౌడ్ మత్తు నరేష్ రాయల్ రత్నం రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య : డిఇఓ రవీందర్

## - విద్య అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల పంపిణీ



**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని డీఈవో ఎ.రవీందర్ అన్నారు. విద్య అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డి ఇ ఓ రవీందర్ జ్యోతి ప్రజ్వలన చేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించే%శీ% దుకు అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు ఉపాధ్యాయులు కంకణ బద్ధు లై పనిచేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకొని ప్రతి ఒక్కరూ చదువు లో రాణించాలని కోరారు. విద్యార్థులు లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. విద్య అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగు లు పంపిణీ చేయడం అభినంద నీయమని అన్నారు. విద్య అభివృద్ధి వేదిక నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్ ప్రత్యేకంగా రూపొందించిన నీతి కథల కార్డులను డి ఇ ఓ ఆవిష్కరించారు. చదువు ప్రాముఖ్యత ను వివరిస్తూ విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జె ఎన్ టి యు ప్రొఫెసర్ డాక్టర్ జయ లక్ష్మీ, ఎ యం ఓ దు%శీ%కుడు శ్రీనివాస్, సి యం ఓ బాలు యాదవ్, విద్య అభివృద్ధి వేదిక ప్రతినిధులు నరేందర్, సత్యనారాయణ, శివ కుమార్, హేమ చంద్రుడు, లత, ప్రాథమిక, ఉన్నత పాఠశాల ల హెచ్ యం లు వెంకటేశ్వర్లు, సల్వా చారి, మాజీ సర్పంచ్ కృష్ణా రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నాగేష్ గౌడ్, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, బాసిద్, కల్పన, గ్రామస్థులు, భాస్కర్ రెడ్డి, చిన్న బాబు, బాలయ్య, వెంకట్రాములు పాల్గొన్నారు.

# పియు ఆధ్యాపకుడు రవికుమార్‌కు డాక్టరేట్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయం ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగంలో దశబ్ద కాలానికి పైగా అధ్యాపకుడిగా సేవలందిస్తూ శేకుంటి రవికుమార్‌కు డాక్టరేట్ పట్టా ప్రకటిస్తున్నట్లు ఉస్మానియా విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు .జోగులంబ గద్వాల జిల్లా మానవపాడు మండలం అమరవాయి గ్రామ నివాసి కీర్తిశేషులుశివన్న- చిన్నమ్మల ప్రథమ పుత్రుడు రవికుమార్ కడు నిరుపేద వ్యవసాయ కుటుంబంలో జన్మించాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎమ్మెస్సీ తోపాటు పీహెచ్డీ పట్టా అందుకున్నారు. రవికుమార్ 2013 నుండి పాలమూరు విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహిస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగంలో ఆచార్య డి ఏ పద్మావతి పర్యవేక్షణలో సింథసిస్ అండ్ డిపిటి స్టడీస్ ఆఫ్ బయాలజీ కల్ ఆక్టివ్ బెంజోమేట్స్, బెంజి మైండ్స్, సల్ఫో వెడ్స్ అండ్ సెల్ఫోన్, యూజింగ్ నావెల్ లూయిస్, డేస్, డిఎంఎపి అడక్ట్స్ అనే అంశంపై విస్తృత పరిశోధన చేసినందుకుగాను ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టా లభించింది. రవికుమార్ ఇప్పటివరకు పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో సెమినార్స్ పత్ర సమర్పణలు చేయడంతో పాటు, జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో పరిశోధన వ్యాసాలు ప్రచురించబడ్డాయి. రవికుమార్ రసాయన శాస్త్ర బోధనతోపాటు, విశ్వవిద్యాలయ ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకుడిగా, పౌర సంబంధాల అధికారిగా సేవలందిస్తున్నారు. రవికుమార్ కు డాక్టరేట్ వచ్చిన సందర్భంగా పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య లక్ష్మీకాంత్ రాథోడ్, ఓ ఎస్ డి డాక్టర్ ఎన్ మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ చంద్ర కిరణ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కృష్ణయ్య, డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ భూమయ్య, డాక్టర్ జంగం విశ్వనాథ్, డాక్టర్ అర్జున్ సురేష్ డాక్టర్ ప్రభాకర్ రెడ్డి ,డాక్టర్ వి శ్రీనివాసులు ,ఈశ్వర్ ,డాక్టర్ రవికుమార్, మాధురి తదితరులు అభినందించారు.

# 16న కార్మికుల సమ్మె విజయవంతం చేయండి



**వడ్డేపల్లి మేజర్ న్యూస్:** వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ అంబేద్కర్ చౌరస్తాలో గ్రామీణ భారత్ బంద్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ నాయకుడు జమ్మిచెడు కార్తీక్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక రైతు వ్యతిరేక విధానాల నిర్వహిస్తూ దేశవ్యాప్తంగా అన్ని కార్మిక రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కనీస వేతనం నెలకు 26000 ఇవ్వాలని నాలుగు లేబర్ కోడ్స్ విద్యుత్తు సవరణ బిల్లును రద్దు చేయాలి. 2021 లో విడుదల చేసిన ఐదు కనీస వేతనాలకు గెజిట్ చేసి అమలు చేయాలి. ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకం ప్రైవేటు పరం చేయడం ఆపాలి .కాంట్రాక్టు విధానం రద్దు చేసి ఉద్యోగ కార్మికుల్ని పర్మెంటు చేయాలి. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలి .నూతన విద్యా విధానం 2022 చట్టాన్ని రద్దు చేయాలి అవసరం ఎంతైనా ఉంది. కార్మిక రైతు కూలీలకు నష్టదాయకమైనటువంటి తీసివేయాలని తదితర సమస్యలపై ఫిబ్రవరి 16న జరిగే సమ్మెలో కార్మిక కూలీలు రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షుడు హరీష్ గ్రామపంచాయతీ వర్కర్ జిల్లా అధ్యక్షుడు జుల్లెకల్ మధు శ్రీరాములు రాఘవేంద్ర గోవర్ధన్ సామేలు మార్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య రానియొద్దు - అదనపు కలెక్టర్( లోకల్ బాడీ) సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో, మున్సిపాలిటీలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం ఐ.డి. ఒ.సి. కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అధికారులతో కలిసి మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవో లు, ఎంపిఒ లు, మిషన్ భగీరథ అధికారులతో వేసవిలో తాగు నీటి సమస్య, మహాలక్ష్మి పథకం ఆన్లైన్ అప్లోడ్, ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల పై వెబెక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వేసవిలో గ్రామాల్లో , పట్టణాల్లో తాగు నీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. హాబిటేషన్ వారీగా తాగు నీటి డిమాండ్ ఎంత, సప్లై ఎంత ఉందో రికార్డు చేయాలని సూచించారు. డిమాండుకు తగ్గ సప్లై లేకుంటే స్థానిక బోర్లు లేదా ఇతర వసతుల నుండి ఏ విధంగా నీరు సరఫరా చేయొచ్చు అనేది ప్రణాళిక చేసుకోవాలని తెలిపారు. మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకులను నెలలో 3 సార్లు శుభ్రం చేయాలని, శుభ్రం చేసినప్పుడు రిజిష్టర్ లో నమోదు చేసి సాక్షులతో సంతకాలు చేయించాలని తెలియజేశారు. ప్రతి నెల 1,11,21వ తేదీలలో ట్యాంక్ శుభ్రం చేయాల్సి ఉంటుందన్నారు. ఫిబ్రవరి 15వ తేదీన ప్రతేక గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామంలో మత్తు పదార్థాలు, గుట్కా వాడకం జరుగకుండా, దాని దుష్పరిణామాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.పి. ఒ సురేష్, మిషన్ భగీరథ ఎస్. ఈ. జగన్మోహన్ రెడ్డి, ఈ. ఈ మేఘా రెడ్డి, డి.ఆర్డీవో పి.డి. నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, ఎంపీడీవో కు, ఎంపిఒ లు, ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు ఎంపికైన తీలేరు గ్రామ పాఠశాల విద్యార్థి బుజ్జమ్మ



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండలం తీలేరు గ్రామం ప్రాథమికోన్నత పాఠశాల ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థి బుజ్జమ్మ రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టీ.అనురాధ తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని ఎస్సీఈఆర్టి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన జిల్లా స్థాయి సైన్స్ పోటీలలో పాటల విభాగంలో ప్రథమ స్థానంలో గెలిచి రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థి బుజ్జమ్మ అని పాఠశాల హెచ్ఎం తెలిపారు.విద్యార్థి రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు ఎంపిక కావడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ పాఠశాల హెచ్ఎం టీ.అనురాధ మేడం వచ్చిన తర్వాత పాఠశాల రూపురేఖలు, విద్యార్థుల ఎదుగుదలకు అవిరాల కృషి చేస్తున్నారని తెలిపారు.

సూర్య
www.suryaa.com

శనివారం
10 ఫిబ్రవరి 2024

## ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ పథకంలో పని కల్పించి కూలీలకు అండగా ఉండాలి - జిల్లా అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పథకంలో పని కల్పించి కూలీలకి అండగా ఉండాలని జిల్ల అదనపు కలెక్టర్ శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఉపాధి హామీ పనులపై డి ఆర్ డి ఓ ఏపీఓలతో సమావేశం నిర్వహించారు. రానున్న వేసవిలో ప్రతి గ్రామంలో కూలీలను ఉపాధి పనులలో తీసుకొని వారికి ఉపాధి కల్పించాలన్నారు. ప్రణాళిక బద్ధంగా గ్రామాలలో ఉపాధి పనులు తయారుచేసి నివేదికలు పంపాలన్నారు. ఉపాధి హామీ పనులు వివరాలు తెలుసుకున్నారు.

## మున్సిపాల్టీలో అన్ని ట్యాక్సీలు వసూలు చేయాలి : జిల్ల అదనపు కలెక్టర్



**నారాయణపేట మేజర్ న్యూస్ :** జిల్లాలోని మున్సిపాలిటీలలో అన్ని రకాల ఎ్ నంలం కచ్చితంగా వసూలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మాయాంకు మిత్తల్ అన్నారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో మున్సిపల్ కమిషనర్లతో సమావేశం ఏర్పాటు చేసి మున్సిపాలిటీలలో వసూలు చేస్తున్న పనుల వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రాపర్టీ టాక్స్ వాసులు చేయాలన్నారు. ప్రతి ఒక్కరి ట్రేడ్ లైసెన్స్ ఉండాలన్నారు. షాపుల అద్దె వసూలు చేయాలన్నారు. మున్సిపాలిటీ పరిధిలో నిర్మించే ఇంజనీరింగ్ పనులపై ఆరా తీశారు. అన్ని వార్డులలో శానిటేషన్ పనులు ప్రతిరోజు నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో కమిషనర్లు, ఏ ఈలు, మేనేజర్లు అకౌంటెంట్లు, శానిటేషన్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## బంద్‌ను విజయవంతం చేద్దాం : రైతు సంఘం జిల్లా నేత ఖాజాఉస్సేన్



**వీపనగండ్ల, మేజర్ న్యూస్ :** ఈ నేల 16న జరిగే గ్రామీణ బంద్ కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా నేత ఖాజాఉస్సేన్ కార్మిక కర్షకులను. ప్రజలను కోరారు. శుక్రవారం మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో ఇంటింటికి వెళ్లి బంద్ ను విజయవంతం చేయాలని కరపత్రాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో కెవిపిఎస్ మండల నాయకుడు రవిప్రసాద్ ప్రజా సంఘాల నాయకులు శంకర్. వెంకటయ్య. బిచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆది బసవన్న దేవాలయంలో అన్నదాన వితరణ



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో ఉన్న ఆది బసవన్న దేవాలయంలో ప్రతి అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శుక్రవారం రోజు అన్నదాన కార్యక్రమాన్ని నీరుగంటి వెంకటేష్ గౌడ్ దంపతులు మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివ స్వాములు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మురళి గౌడ్ బాలరాజు మరియు మధు గౌడ్ నర్సంన్ గౌడ్ మేఘనాథం గౌడ్ భక్తులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు విజయవంతం

**గోపాల్‌పేట్** గ్రామపంచాయతీ లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మరియు ఇతర ప్రభుత్వ కార్యాలయాల్లో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు ప్రత్యేక పారిశుద్ధ్య వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా పాల్గొని పేరుకుపోయిన చెత్త చెదారాన్ని తొలగించి పరిశుభ్రంగా ఉంచడం జరిగింది ఇందుకు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మదన్మోహన్ రాజు ఉపాధ్యాయులు రాందేవ్ రెడ్డి హమీద్ గుణవతి శేషయ్య ధర్మరాజు వీరందరూ పారిశుధ్య కార్మికులకు మరియు అధికారులకు ధన్యవాదములు తెలియజేశారు.

## 14న జోగుళాంబ ఆలయానికి గవర్నర్ రాక



**అల్లంపూర్ మేజర్ న్యూస్ :** ఈ నెల 14వ తేదిన జోగుళాంబ దేవి వార్షిక బ్రహ్మోత్స వాలకు గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ రానున్నారు. ఈ మేరకు శుక్రవారం హైద్రాబాద్‌లోని రాజ్‌భవన్‌లో ఆలయ ఇఓ పురంధర్ కుమార్, చైర్మన్ చిన్న కృష్ణయ్య ,ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ, జోగుళాంబ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గవర్నర్ తమిళ సై సౌంజర్ రాజన్ ను కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. అలాగే అమ్మవారి జ్ఞాపికను ప్రసాదాలను అందజేశారు. దేవస్థానం ప్రతినిధులు మాట్లాడుతూ ఏడాదిలో ఒక సారి మాత్రమే జోగు ళాంబ అమ్మ వారి నిజరూప దర్శనం ఉంటుంది అని అన్నారు. ఆ రోజు అమ్మవారిని దర్శనం చేసుకోవడం మహాభాగ్యం అని చెబుతూ ఆహ్వానించారు.

## ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులకు సన్మానం



**పాలమూరు మేజర్ :** మాదిగ జేఏసీ మరియు మాదిగ విద్యార్థి జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాల్లో ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి లక్ష్మణ్, పట్టణ అధ్యక్షులు వంశీ మోహన్ రెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు బొర్రా సురేష్,నిరుద్యోగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మెట్ట యాదయ్య ,మాదిగ జే ఏ సీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డమీద గోపాలకృష్ణ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు ఉచితంగావిద్యను అందించాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా గిరిజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేష్ నాయక్, మహిళా నాయకురాలు రాములమ్మ మాదిగ విద్యార్థి జేఏసీ పట్టణ అధ్యక్షులు బి నరేష్, ఫుల్జాల విజయ్ కుమార్, రామకృష్ణ, సుమన్, నరసింహులు, కొమ్ము విజయ్, కుమార్, గోరిట దినేష్ పాల్గొన్నారు.

## 11 న టిఎస్ యుటిఎఫ్ జిల్లా విస్తృత సమావేశం

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ విస్తృత సమావేశం ఈనెల11న స్థానిక మహబూబ్ నగర్ లో మెట్టుగడ్డ వద్ద గల ఆర్. వి. ఎం. హాల్ లో జరుపనున్నామని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 గం.ల కు ఉద్యమ పతకావిష్కణ తో ప్రారంభమయ్యే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస రెడ్డి టి.ఎస్. యు. టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె. జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావారవి, వాయిస్ ఆఫ్ తెలంగాణ టీచర్ ప్రధాన సంపాదకులు పి. మాణిక్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. జిల్లాలో ని 17 మండలాల అధ్యక్ష కార్యదర్శుల తో పాటు మండల ఆఫీస్ బేరర్స్, జిల్లా కమిటీ సభ్యులు, జిల్లా ఆఫీస్ బేరర్స్, సీనియర్ నాయకులు హాజరుకావాలని కోరారు.

## ఎఫ్ఎల్సి ప్రక్రియను పరిశీలించిన అడిషనల్ సెక్రెటరీ



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరుగుతున్న ఈవీఎం ల ఎఫ్.ఎల్.సి ప్రక్రియను హైదరాబాద్ నుండి వచ్చిన అడిషనల్ సెక్రెటరీ మల్లారెడ్డి పరిశీలించారు. శుక్రవారం జిల్లా కల్లెక్టరేట్ కార్యాలయం లో జరుగుతున్న ఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవల్ చెకింగ్ ను ఈ సందర్భంగా పరీక్షించారు. ఫిబ్రవరి 5 నుంచి 12 వరకు ఈసీఐఎల్ ఇంజనీర్ల 7 మంది బృందం ఆధ్వర్యంలో జిల్లాలోని బియు లు, సియూ లు, వివి పాట్ ల యంత్రాలకు మొదటి స్థాయి తనిఖీ (ఎఫ్. ఎల్ .సి) ప్రక్రియను పరిశీలించి ,ఏర్పాట్లు అన్నిబాగా ఉన్నాయని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎఫ్ ఎల్ సి పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు, సి సెక్షన్ సుపెరిదేంట్ నరేష్ , ఎన్నికల సిబంది తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి శాలివాహన సంఘం ఎన్నిక



**వెల్దండ :** మండల నూతన కుమ్మర శాలివాహన సంఘం నూతన కమిటీ నీ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా గంగాపురం భీమయ్య, ఉపాధ్యక్షులు మసిగిండ్ల దశరథం, ప్రధాన కార్యదర్శిగా గంగాపురం కృష్ణయ్యలను ఎన్నుకున్నారు. నూతన కమిటీని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ ప్రధాన కార్యదర్శి గంగాపురం పాండు. మండలం మాజీ అధ్యక్షులు ఎం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. ఎస్సై రవి..



**వెల్దండ :** మండలంలో జరుగుతున్న చోరీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వెల్దండ ఎస్సై ఎం.రవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొట్ర గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామంలో జరుగుతున్న వరుస దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సమావేశం నిర్వహించారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఇండ్లలో విలువైన వస్తువులు ఉంచి ఇంటికి తాళం వేయరాదన్నారు. చోరీల నియంత్రణకు గ్రామంలో దాదాపు సీసీ కెమెరాలు గ్రామ మాజీ సర్పంచ్ పొనుగోటి వెంకటేశ్వరరావు సహకారంతో ఏర్పాటు చేయనున్నట్లు ఎస్సై రవి పేర్కొన్నారు. సీసీ కెమెరాలు వల్ల గ్రామంలోకి వచ్చే, వారి వివరాలు మనకు కనిపిస్తాయన్నారు. గ్రామంలో జరిగిన చోరిలపై విచారణ కొనసాగుతుందన్నారు. నెట్ వర్క్ టవర్ డంప్ మిషన్ ద్వార చోరీ జరిగిన ప్రదేశంలో, గ్రామ చివర ప్రాంతాలలో టవర్ డంప్ సేకరించారు. ఈ కార్యక్రమంలోని ఎంపిటిసి రాములు, కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు పొనుగోటి రవీందర్ రావు, జంగయ్య యాదవ్, మాజీ ఎంపిటిసి కడారి కృష్ణయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ చెన్నయ్య , కొట్ర యువజన సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## మామిడి చెట్లు దగ్ధం



**వీపనగండ్ల(మేజర్ న్యూస్ ):** వీపనగండ్ల కు చెందిన పోతుల గోపాల్ రెడ్డి. దామోదర్ రెడ్డి లకు చెందిన మామిడి తోటకు నిప్పంటుకొని మామిడి చెట్లు. డ్రిప్ పైప్ లైన్ కాలిపోయింది అని శుక్రవారం తెలిపారు. గురువారం సాయంత్రం వరకు పొలం దగ్గరే ఉండి ఇంటికి వచ్చామని తెల్లారే సారికి ఈ దుస్థితి చోటుచేసుకుందని వాపోయారు. 20చెట్లు. పైప్ లైన్ కాలిపోయిన విషయమై స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పిర్యాదు చేసినట్లు తెలిపారు.

## ఉపాధిహామీ పథకం లో గ్రామానికి 50 మంది చొప్పున పని కల్పించండి



**అయిజ మేజర్ న్యూస్ :** శుక్రవారం రోజున అయిజ మండలం నందు ఉపాధి సిబ్బందికి నిర్వహించిన సమా వేశంలో డిఆర్డిఓ ఎం. ఉమా దేవి మాట్లాడు తూ గ్రా మాల్లో ఉపాధిహామీ పథకం కింద పనిచేస్తున్న కూలీలకు ఖచ్చితంగా 50 మంది వచ్చే విధంగా గ్రామాల్లో పనులు కల్పించాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ సాయిప్రకాశ్, ఏపీఓ శరత్ కుమార్ మరియు టెక్నీకల్ అసిస్టెంట్ లు ఉన్నారు.

## సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ శ్రేణులు



**మక్తల్,మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసినటువంటి జీవో నెంబర్ 14 అంటే గతంలో 69 జీవోను అమలు చేస్తూ 2495 కోట్ల రూపాయల బడ్జెట్ కూడా విడుదల చేయడం జరిగిందని దీనికి ముఖ్యమంత్రికి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరి పిలుపుమేరకు మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం, బాణసంచా కాలుస్తూ సంబరాలు చేసుకోవడం జరిగింది, నారాయణపేట, కొడంగల్, వికారాబాద్, తాండూర్,మక్తల్ సంబంధించిన ప్రాంతాలు సస్యశ్యామలం కావడానికి జీవో విడుదల చేసినందుకు మక్తల్ మండలం ఉట్కూరు మండలం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కిసాన్ సెల్ నాయకులు రైతులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బి.నర్సిములు, బి.గణేష్ కుమార్, కట్ట సురేష్ కుమార్ గుప్తా ,ఏ .రవికుమార్, కట్ట వెంకటేష్, బోయ వెంకటేష్ సాయి ఫైనాన్స్ శీను, మందుల నరేందర్, కావలి తాయప్ప, చెన్నయ్య సాగర్, శరణప్ప, శ్రీనివాస్ రెడ్డి వివేక్ వర్ధన్ రెడ్డి, టీవీ 9 వెంకటేష్, జి.రవికుమార్ ,కల్లూరి గోవర్ధన్, మహమ్మద్ నూరుద్దీన్, ఫయాజ్ అబ్దుల్ రెహమాన్, శోకత్ ఓబులేష్, లక్ష్మణ్, బోయ నరసింహ, పెద్దింటి మల్లేష్, బహదూర్, సిర్వాల్, రాములు, లక్ష్మణ్, రవి, రాహుల్, సుదర్శన్, మక్తల్ టౌన్ మక్తల్ మండలం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### సిఎం,ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోనంగెరి హన్మంతు





**నారాయణపేట మేజర్ న్యూస్:** తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేసినటువంటి జీవో 69 జీవోను అమ లు చేస్తూ 2495 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసినందుకు కాంగ్రెస్ పార్టీ నారాయణ పెట అధ్వర్యంలో ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ముఖ్యమంత్రి అయిన 60 రోజుల వ్యవధిలోనే నారాయణపేట, కొడంగల్, వికారాబాద్, తాండూర్, మక్తల్ సంబంధించిన ప్రాంతాలు సస్యశ్యామలం కావడానికి నిధులు విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోనంగేరి హన్మంతు జిల్లా యువ నాయకుడు కోనంగేరి జనార్ధన్ పార్టీ కార్యకర్తలు నందు, శనప్ప, పాల్గొన్నారు.

### సిఎం చిత్రపటానికి పాలాభిషేకం



**దామరగిద్ద మేజర్ న్యూస్:** తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జీఓ 69 అమలు చేస్తూ 2495 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసినందుకు దామరగిద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ముఖ్యమంత్రి అయిన 60 రోజుల వ్యవధిలోనే నారాయణపేట, కొడంగల్, వికారాబాద్, తాండూర్, మక్తల్ సంబంధించిన ప్రాంతాలు సస్యశ్యామలం కావడానికి జీవో విడుదల చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల పార్టీ అధ్యక్షడు బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టి జిల్లా మైనార్టీ అధ్యక్షడు ఖాజ ఎస్టీ సెల్ జిల్లా ఆద్యక్షడు శరణ్ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి. శ్రీనివాస్, సింగిల్ విండో అధ్యక్షడు పుట్టి ఇదప్ప సిపిఎం గోపాల్ హాన్మ%శీ%తు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న జేసిబి, ట్రాక్టర్ పట్టివేత

**గద్వాల మేజర్న్యూస్:** కెటిదొడ్డి మండల పరిధిలోని శుక్రవారం మధ్యాహ్నం సమయంలో మల్లాపూరం తాండా లో అనుమతి లేకుండా అక్రమంగామమ మట్టిని తరలిస్తుండగా సమాచారం మేరకు ఒక ట్రాక్టర్, ఒక జేసిబి,లను కెటిదొడ్డి మండల పోలీసు స్టేషన్ కు తీసుకువచ్చి తగు చర్య నిమిత్తం తహశీల్దార్ కి పంపనైనదని ఎస్సై శ్రీనివాస్ రావు తెలిపారు.

# మహిళలు, బాలికల రక్షణ కోసమే షీ టీంలు

### - జిల్లా వ్యాప్తంగా గుర్తించిన హాట్ స్పాట్‌లలో మఫ్టీలో షీటీంలు నిఘా - జిల్లా ఎస్పీ రితిరాజ్






**గద్వాల మేజర్ న్యూస్:** మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్య లు చేపట్టిందని జిల్లా ఎస్పీ రితి రాజ్, ఐపీస్ తెలిపారు. జనవరి నెలకు సంబందించి షీ టీమ్స్ పని తీరును జిల్లా ఎస్పీ వెల్లడించారు. విద్యార్థినులు, మహిళలు వేధింపులకు గురైనప్పుడు బయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ భరోసా ఇచ్చారు. జిల్లాలో ఈ సంవత్సరంలో షీటీమ్స్ బృందా లు ద్వారా కళాశాలలో, పాఠశాలల్లో, రైల్వే స్టేషన్ లో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్, ఇవ్ టీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యు మెన్ ట్రాఫికింగ్ లపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థిని విద్యార్థుల కు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. షీ టీమ్ బృందాలు జిల్లా వ్యాప్తంగా కళాశాలలు, పాఠశాలలలో 15 అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. షిటీమ్ వారికీ వచ్చినా సమచారం తో షి టీమ్ బృందాలు గుర్తించిన హాట్ స్పాట్ లలో మఫ్టీ లో అబ్జర్వేషన్ చేయడం జరుగుతుందని, అక్కడ ఈవ్ టీజింగ్ చేసే వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుని వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ చేయడం జరుగుతుందని ఆ విదంగా గత నెలలో వేధింపులకు పాల్పడుతున్న 7గురు యువకులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోగా, 10 మందికి వారి తల్లి దండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ చేయటం జరిగిందని, 9 మంది పై ఈ పెట్టీ కేసులు నమోదు చేశామన్నారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మహిళలపై జరుగే నేరాల విషయంలో చాలా అప్ర మత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రత కొరకు జిల్లా వ్యాప్తంగా షీటీమ్స్ ఏర్పాటు చేసి ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతు లు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. మహిళలు ముఖ్యం గా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్సప్ ఇన్ స్ట్రాగ్రామ్ల వినియోగం లో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా ఆకతాయులు మహిళలను, యువతులను వేధింపు లకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించ లేని వారు షీ టీమ్ నంబర్ 8712670312 కు సమచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడతాయని ఎస్పీ తెలిపారు.

## సమాజంలో మహిళలు ఒక శక్తి లా ఎదగాలి - జిల్లా ఎస్పీ యోగేష్‌గౌతమ్





**నారాయణపేట మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోనీ అంబేద్కర్ భవన్లో %ావీ×ఖీ% సంస్థ నిర్వహించిన టైలరింగ్, బ్యూటిషన్, ల్యాబ్ టెక్నీషియన్ల శిక్షణ పూర్తి చేసుకున్నఅమ్మాయిలకు ఉచితంగా కుట్టు మిషన్ లు నిత్యావసర సరుకులు, ప్రశంస పత్రాలు పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిథి గా జిల్లా %శ్రా% శ్రీ యోగేష్ గౌతమ్ %ఞూ% రావడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ...చదువు మధ్యలో విడిచి పెట్టబడిన బీద మధ్యతరగతి విద్యార్థులకు %ావీ×ఖీ% ఫౌండేషన్ ద్వారా వారికి స్కిల్ డెవలప్మెంట్ లో ట్రైనింగ్ ఇచ్చి వారు తమ సొంత కాళ్లపై వారు నిలబడేలా చేసిన %ావీ×ఖీ% ఫౌండేషన్ వారిని అభినందించారు. అలాగే విద్యార్థులు చదువు మధ్యలో ఆపేయకుండా మళ్లీకొనసాగించాలని ఇంకా బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని, సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలిచి ఓ శక్తి లా ఎదగాలని ఆకాంక్షించారు. మనిషి పుట్టుక ద్వారానే కొన్ని హక్కులు అనేది రావడం జరుగుతుందని ఆ హక్కులను ప్రతి ఒక్కరు కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు చట్టాన్ని కన్నా పదునైనది మరొకటి ఏదీ లేదన్నారు చట్టం ద్వారా ప్రతి ఒక్కరు తమ హక్కులను పొందవచ్చు అన్నారు అంతే కాకుండా ఎవరికైనా అన్యాయం జరిగితే రాజ్యాంగం కల్పించిన చట్టం ద్వారా న్యాయాన్ని పొందవచ్చని ఎస్పీ తెలిపారు. వారికి ఎలాంటి సమస్య వచ్చిన ధైర్యంగా పోలీసులకు తెలపాలని సూచించారు. అలాగే ప్రతి కళాశాల, పాఠశాలలో యాంటీ ర్యాగింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వాటి ద్వారా అమ్మాయిల వేధింపులకు చెక్ పెట్టడం జరుగుతుందని మరియు పాఠశాల, కళాశాలలో ఫిర్యాదుల బాక్స్ లు ఏర్పాటు చేయడం జరిగిందని ఎవరికైనా ఏలాంటి సమస్య, ఎదురైనా వేధింపులకు గురిచేసిన కంప్లైంట్ రాసి బాక్స్ లో వేయాలని వాటిని పోలీసు వారు సేకరించి ఎంక్వయిరీ చేసి వారిపై చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడంజరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల్య వివాహాలు అనేవి జరుగుతున్నట్లు తెలిస్తే ఎవరినైనా ఇబ్బందులకు గురిచేసిన తమకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. సమాజంలో మహిళల పై జరుగుతున్న నేరాల నిర్మూలనకు పోలీస్ కళాబృందం షీ టీం పోలీసులు, లోకల్ పోలీసుల ద్వారా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అలాగే ఎలాంటి ఫిర్యాదులున్న వెంటనే జిల్లా షీ టీం ద్వారా పరిస్కారిస్తుందన్నరు అనంతరం %ావీ×ఖీ% ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత ఆరు నెలలు వివిధ టెక్నికల్స్ ప్రత్యేక శిక్షణ తీసుకున్న అమ్మాయిలకు కుట్టు మిషన్లు, ప్రశంసా పత్రాలు, నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పి సత్యానారాయణ గారు, %ావీ×ఖీ% స్టేట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఏంజెలా డెవిస్, జిల్లా కోఆర్డినేటర్ ఆజమ్మ, నరసింహ, ఆశమ్మ, కృష్ణ, ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధం.. ఆపై హత్య...!

### - మహిళను హత్య చేసిన మిస్టరీని చేదించిన పోలీసులు...

### - నిందితుడిని పట్టుకొని రిమాండుకు తరలించినట్లు సీఐ నాగార్జున గౌడ్ ఎస్సై తిరుపాజి వెల్లడి...



**బాలానగర్ మేజర్ న్యూస్ :** ఓ మహిళతో అక్రమ సంబంధం ఏర్పాటు చేసుకొని గడిపిన తర్వాత ఆ మహిళను హత్య చేసిన ఉదంతమిది. జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, బాలానగర్ ఎస్ఐ తిరుపాజి వెల్లడించిన వివరాల ప్రకారం.. రాజాపూర్ మండలం రాగాపూర్ గ్రామానికి చెందిన రాములమ్మ చిన్న కూతురు స్వప్న భర్త మరణించడం జరిగింది. అయితే స్వప్నకు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో నేరస్థుడు శ్రీశైలం ఈమెకు ఏడాది క్రితం పరిచయమయ్యాడు. అప్పటికే రెండు పెళ్లిళ్లు చేసుకున్న శ్రీశైలం భార్యలు విడిచి వెళ్లారు. స్వప్న తో ఏర్పడిన పరిచయం ద్వారా వివాహేతర సంబంధానికి దారితీసింది. పలు దఫాలుగా ఆమెకు ఆర్థిక సాయం చేయడంతో పాటు శారీరకంగా కలిసేవాడని తెలిపారు. ఈ వ్యవహారం స్వప్న తల్లికి అతని ఆమె సోదరునికి తెలవగా పలుమార్లు హెచ్చరించడం జరిగింది. ఈ నేపథ్యంలో పిల్లలు పెద్దగా అవుతున్నారు ఈ వ్యవహారం ఏమాత్రం బాగాలేదు మానుకోవాలని స్వప్న శ్రీశైలం కు సూచించడం జరిగింది. ఈ విషయం నచ్చని నేరస్థుడు శ్రీశైలం ఎలాగైనా స్వప్నను హత్య చేయాలని భావించి పథకం ప్రకారం ఆమెను హత్య చేసి దుందుభి చెరువులో పడేశాడు మరుసటి రోజు శవమై నీటిపై తేలడిన స్వప్న శవాన్ని చూసిన స్థానికులు కుటుంబ సభ్యులు అనుమానంతో నేరస్తుడు శ్రీశైలం పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు రంగంలోకి దిగి నేరస్తుడి కోసం గాలింపు చేపట్టగా శుక్రవారం బాలనగర్ బస్టాండ్ లో పట్టుకొని రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి - అదనపు కలెక్టర్ తిరుపతిరావు



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష(ఐదవ టీజీ సెట్ -2024)ను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తిరుపతిరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని అదనపు కలెక్టర్ ఛాంబర్లో పరీక్ష ఏర్పాట్లపై 11 సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 11 ఆదివారం నిర్వహించే గురుకుల ప్రవేశ పరీక్ష (టీజీ సెట్ -2024) పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రశ్నాపత్రాల్ని పరీక్షా కేంద్రాలకు పోలీస్ ఎస్కార్ట్ సాయంతో తీసుకెళ్లాలన్నారు. పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని సూచించారు. ఇన్విజిలేటర్లకు ముందస్తుగా శిక్షణ ఇవ్వాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు ప్రయాణంలో ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ సరఫరా లో అంతరాయం, తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. పరీక్ష కేంద్రాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ పరీక్షకు 3777 మంది విద్యార్థులు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ విక్రమసింహారెడ్డి, ఆర్సి విద్యుల్లత, డిసిఓ రవీందర్, 11 పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు, పోలీసు, విద్యుత్, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలి - జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. శుక్రవారం జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్లో ఏర్పాటుచేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ 2024-25 కు సంబంధించిన బడ్జెట్ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాల్లో మౌలిక వసతుల కల్పనకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సురేష్ బాబు 2024-25 కు సంబంధించిన గ్రంథాలయ సంస్థ బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా జిల్లాలోని గడిమున్కన్ పల్లి, కున్సి, గోకుల్‌నగర్, మాగనూరు, పంచదేవ్ పాడు, కన్మనూర్, చిన్న జట్రం, ఉందెకోడ్ గ్రామాలలో పౌర పఠన మందిరాలను లను ఏర్పాటు చేసేందుకు సమావేశంలో నిర్ణయించారు. అలాగే జిల్లాలోని అన్ని గ్రంథాలయాల లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. చివరగా 2024-25కు సంబంధించిన బడ్జెట్ రూ.57,46,500 గ్రంథాలయ సంస్థల బడ్జెట్‌ను ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, జిల్లా పంచాయతీ మురళి, జిల్లా వయోజన విద్యా శాఖ అధికారి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యేలు



**నారాయణపేట మేజర్ న్యూస్:** హైద్రాబాద్ అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి కలిసిన మక్తల్, నారాయణ పేట, మహబూబ్ నగర్ ఎమ్మెల్యేలు. కొడంగల్ నారాయణ పేట మక్తల్ 3 నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు ఇచ్చేలా అనుమతులు, సర్వే, ఇన్వెస్టిగేషన్, డిజైన్స్, పనులు చేపట్టేందుకు 2945.50 కోట్ల అంచనా వ్యయంతో పరిపాలన అనుమతులను మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నీ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, నారాయణపేట ఎమ్మెల్యే ఫర్నిక రెడ్డి. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యేన్నెం శ్రీనివాస్ రెడ్డీ తదితరులు న్నారు.

# కార్మిక కర్షక సమ్మె, గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

## -తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు



**చిన్నంబావి మేజర్ న్యూస్:** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు తెస్తున్న వాటిని వెనక్కి తీసుకోవాలని దేశవ్యాప్తంగా సమ్మె మరియు గ్రామీణ బందును కార్మిక కర్షక సంఘాలు సమ్మె మరియు గ్రామీణ బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, చిన్నంబావి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం,సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో షాప్ టు షాప్ మరియు కుటుంబాలను కలిసి ఫిబ్రవరి 16 సమ్మె కరపత్రాలను పంపిణీ చేస్తూ గ్రామీణ బందుకు సమ్మెకు సహకరించవలసిందిగా కుటుంబాలను మరియు షాప్ యజమానులకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం ఆంజనేయులు మాట్లాడడం జరిగింది. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నాడు రైతు చట్టాలను తీసుకురావడం వలన ఆ చట్టాలు రైతంగాన్ని, భూమి నుంచి దూరం చేసే విధంగా ఉన్నందున పోరాటాల ఫలితంగా రైతు చట్టాలను విరమించుకొని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం చట్టం తెస్తామని నాడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హామీ ఇచ్చిన నేటికి అమలు పరచలేదు. దేశంలో నాలుగు లేబర్ కోడ్ చట్టాలు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తూ, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకుండా చట్టాలు తీసుకురావడం జరిగింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ప్రతి సంవత్సరము నిధులను తగ్గిస్తూ ఉపాధి హామీని పూర్తిగా ఎత్తివేసే కుట్ర కేంద్ర ప్రభుత్వం చేస్తా ఉంది. మరోపక్క ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు వారికి అప్పజెప్పుతా ఉంది. ఈ ప్రజావ్యతిరేక విధానాలను విరమించుకోవాలని ఫిబ్రవరి 16న జరిగే సమ్మె మరియు గ్రామీణ బందు లో పాల్గొని జయప్రదం చేయాలని చిన్నంబావి మండల ప్రజలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిఐటియు మండల కన్వీనర్ ఎం వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య పుల్లన్న సిఐటియు మండల నాయకులు శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల బాలుర పాఠశాల కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత

### - విద్యార్థులకు మెనూ ప్రాకారం నాణ్యమైన భోజనం అందించాలనీ ప్రిన్సిపల్‌కు ఆదేశం



**ధరూర్, మేజర్ న్యూస్:** ధరూర్ మండలం, మార్లబీడు గ్రామంలో కొనసాగుతున్న కేటిదొడ్డి మండల గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు తమకు హాస్టల్ లో మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన భోజనం పెట్టడం లేదని బుధవారం గురుకుల పాఠశాల విద్యార్థులు ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లేందుకుగానూ రోడ్డెక్కారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సరిత శుక్రవార%శీ% పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో నెలకొన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజూ విద్యార్థులకు మెనూ ప్రకారం కాకుండా వారి ఇష్టానుసారంగా నాణ్యత లేని భోజనం అందిస్తున్నారని, దీంతో సక్రమంగా భోజనం చేయకుండా ఆకలితో పస్తులుండాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ విషయం పాఠశాల ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, విద్యార్థులకు నెలనెలా అందించాల్సిన మెస్ చార్జీలు కూడా సక్రమంగా అందించకపోవడంతో తమను చూసేందుకు వచ్చిన మా తల్లిదండ్రులతోనే సబ్బులు, ఇతరత్రా వస్తువులు తెప్పించుకోవాల్సి వస్తుందని అన్నారు. మరీ మాకు నెలనెలా ప్రభుత్వం అందజేసే కాస్మోటిక్ చార్జీలు ఇవ్వకుండా ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా లేట్ ఫీజు అంటూ విద్యార్థుల నుంచి ఫైన్ ల రూపంలో దాదాపు 200ల వరకు వసూలు చేస్తున్నారని వాపోయారు. ముఖ్యంగా త్వరలో పదవ తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న క్రమంలో మాకు సరైన భోజనం లేకపోతే ఖాళీ కడుపులతో ఎలా చదివేదని, ఒక్కోసారి ఖాళీ కడుపుతో ఉంటూ చదువుపై ఆసక్తి చూపలేకపోతున్నామని ఆవేదన చెందారు. అందుకే ఈ విషయాలను ఎలాగైనా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడానికే తాము రోడ్డెక్కి నిరసన తెలపాల్సి వచ్చిందని, అన్నారు.

## కేజీబీవీ పాఠశాలను సందర్శించిన తహశీల్దార్



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని హిందూపూర్ లో(కేజీబీవీ) కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను శుక్రవారం మండల తహశీల్దార్ దయాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలు, భోజన వసతిపై,పుస్తకాలు, యూనిఫాం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటు చేస్తున్న వంటలను, కూరగాయలను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం, భోజనాలు అందించాలని ఎస్‌వో షాలిని థెరిస్సా సూచించారు. పదవ తరగతి విద్యార్థులు రాబోయే పది పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలని, సలహాలు సూచనలు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ షాలిని థెరిస్సా, ఉపాధ్యాయు బృందం తదితరులు పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ ఏజన్సీల నమోదుకు దరఖాస్తుల ఆహ్వానం



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** 2024-25 ఆర్థిక సంవత్సరానికి నాగర్ కర్నూల్ జిల్లా లోని వివిధ ప్రభుత్వ శాఖలలో పొరుగు సేవలు అందించుటకు మరియు జాబితాలో నమోదు చేసుకోవటానికి అవుట్ సోర్సింగ్ ఏజన్సీల (కాంట్రాక్ట్ లేబర్ రెగ్యులేషన్ %�<br>% అడాప్షన్ యాక్ట్,1970) నుండి దరఖాస్తుల ను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు ఔట్సోర్సింగ్ కమిటీ ఛైర్మెన్ పి ఉదయ్ కుమార్ నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు.గతం లో రిజిస్టర్ చేయబడిన అవుట్ సోర్సింగ్ ఏజన్సీలు కూడా మరల దరఖాస్తు చేసుకోవలెననీ తెలిపారు. దరఖాస్తు ఫారములు, నియమ నిబందనల కొరకు తేది:10.02.2024 ను%శీ%డి 24.02.2024 రోజు సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం, రూమ్ ఎఫ్25. మొదటి అంతస్తు, జిల్లా కలెక్టర్ కార్యాలయం, నాగర్ కర్నూల్ నందు సంబందిత రుసుము చెల్లించి పొందవచ్చునని,దరఖాస్తు దాఖలు చేయుటకు చివరి తేది 26.02.2024 సాయంత్రం 5.00 గంటల వరకు చేసుకోవాలని తెలియజేశారు. ఇతర వివరములకు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి నీ సంప్రదించాలని తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘణపురం, ఏదుల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9948271112,
7702532903